# సంఘ అభివృద్ధి యొక్క సవాలు

సంఘం అభివృద్ధికావాలని దేవుడు కోరుతున్నాడు. ఈ విషయంలో, దేవుడు కోరుకున్న విధంగా సంఘం సరిపడేలా సంఘ నాయకుల్లో ఎక్కువ మంది కోరుతూ ఉంటారు.

గతంలో సంఘం అభివృద్ధి చెందింది. 1964లోని బులిటన్ ఆర్టికల్ ప్రకటించిందే మంటే "అమెరికన్ చర్చస్ ఇయర్ బుక్‌లో గత 20 సంవత్సరాలలో క్రీస్తు సంఘాలు అతివేగంగా వృద్ధి చెందిన మత క్రమము" అని చెప్పబడింది. 1941-1961[1] మధ్య కాలంలో సంఘం 580 శాతం పెదిగినట్టు ఇయర్ బుక్ సూచించింది.

అయినా, యు.ఎస్. లోని ప్రభువు సంఘం లెక్కలను బట్టి అతి త్వరగా ఎదిగినది ఆగిపోయింది మరియు సంఘాన్ని వదలివెళ్లడం దాన్ని వెంబడించింది లేదా కనీసం కొద్దిగా తగ్గనారంభించింది. తిరిగి యిటీవల సంవత్సరాలలో, మొత్తంమీద ఆలోచిస్తే, క్రొత్తగా క్రీస్తు సంఘాలు ఎదగనారంభించాయి.[2]

తాము నడిపిస్తున్న సంఘాలు ఎదుగని వాస్తవాన్ని ప్రభువు సంఘంలోని నాయకులు తరచుగా ఎదుర్కొంటారు. అనేక సంఘాలు సంవత్సరం వెంట సంవత్సరం గతించినా అదే స్థితిలో నిలిచియుంటాయి, మరియు సంఘం ఎదగాలని నాయకులకు కోర్కె ఉన్నా, కొన్ని తగ్గిపోతూ ఉంటాయి. సంఖ్యలో ఎదిగే స్థానిక సంఘాల్లో సహితం (అంటే, సభ్యత్వంలో, హాజరులో, చందాలో ఎదిగేవైనా) "నిజమైన" ఎదుగుదలను అనుభవించక పోవచ్చు. ఇతర క్రీస్తు సంఘాలనుండి అవి సభ్యులను పొందవచ్చు, కాని స్థానిక సంఘానికి ప్రయోజనకర మగునట్టుగా వారు ఎవరికీ బాప్తిస్మమివ్వ లేకపోవచ్చు. రక్షింపబడిన వారి సంఖ్య హెచ్చుకాకుండ పోవచ్చు.

నెమ్మదిగా ఎదిగే సమస్య లేక ఎదగని సమస్య ఎలా పరిష్కరింపబడుతుందో కనుగొనడమే సంఘపు ఎదుగుదల సవాలుగా ఉంటుంది.

సమస్యకు పరిష్కారం సూచింపకముందు, సంఘ ఎదుగుదలను దేవుడు ఆజ్ఞాపించ లేదని మనం గుర్తించాలి. అయితే, దేవుడు విశ్వాస్యతను కోరుతున్నాడు. ఆయన వాక్యాన్ని నమ్మకంగా ప్రకటించాలి, ఉపదేశించాలని ఆయన ఆజ్ఞాపిస్తున్నాడు. ఓ సంఘం సంఖ్యలో

ఎదుగకపోయినా, ఆయనవాక్యాన్ని నమ్మకంగా బోధిస్తు ఆయన్ను ఆనందింప జేసే అవకాశముంది. అయినప్పటికీ, ఆయన సంఘ అభివృద్ధిని వాంఛించుతున్నందున, (సంఖ్యలో అభివృద్ధితో సహా), ఎదగడానికి మార్గాలు వెదకడం యుక్తమై యుంటుంది. ఆచరణలో ఉంచినట్లయితే, సంఘం ఎదుగుటలో సహాయపడే కొన్ని సలహాలు యిక్కడ యివ్వబడ్డాయి. సంఘం అభివృద్ధికి ఈ ఏడు మెట్లను మనం పరిశీలించుదాం.[3]

## మొదటి మెట్టు: సంఘం ఎదుగునట్టు దేవుడు కోరుతున్నాడని గ్రహించు

మొదటిగా, నశించినవారు రక్షింపబడడం దేవుని చిత్తమైయున్నదని మనము గ్రహించాలి (లూకా 19:10; 2 పేతురు 3:9). ప్రతి జనములోను నశించినవారి పట్ల దేవునికిగల అక్కరను వ్యక్తపరచడంద్వారా సంఘ అభివృద్ధి విషయంలో తనకున్న ఆసక్తిని దేవుడు ప్రత్యక్షపరచాడు. "భూలోకమందలి సమస్త కుటుంబములవారు" ఆశీర్వదింపబడునట్లు ఆయన అబ్రాహామును పిలిచాడు (ఆది. 12:3). లోకమందంతటిలో ఆయన రాజ్యం యొక్క వర్తమానం వ్యాపించాలనే తన కోర్కెను ఆయన సూచించాడు (యెషయా 11:9; హబక్కూకు 2:14; దానియేలు 2:35). ఆవపుగింజవలెను పులిపిండివలెను ఆ రాజ్యము విస్తరించాలని ప్రభువైన యేసు బోధించాడు (మత్తయి 13:31–33). "సమస్త జనులను తనకు శిష్యులనుగా" చేయాలని ఆయన తన అనుచరులకు ఆజ్ఞాపించాడు (మత్తయి 28:19; మార్కు 16:15; లూకా 24:47). "భూదిగంతముల వరకు" అపొస్తలులు ఆయనకు సాక్షులైయుండ వలసియుంది. (అపొ. 1:8). అందుకు పరియవసానంగా, పరలోకంలో "ప్రతి జనములోనుండియు ప్రతి వంశములో నుండియు, ప్రజలలోనుండియు, ఆయా భాషలు మాటలాడువారిలో నుండియు వచ్చి, సింహాసనము ఎదుటను గొర్రెపిల్ల యెదుటను తెల్లని వస్త్రములు ధరించినవారై నిలబడతారు ..." (ప్రకటన 7:9).

సంఘ అభివృద్ధిలో దేవునికి ఎక్కువ (యింటరెస్ట్) ఆసక్తి ఉన్నట్టు కార్యగ్రంథం నుండి మనకు తెలుస్తుంది. ఆ రచనలో అనేక సందర్భాల్లో "అభివృద్ధి రిపోర్ట్సు" లూకాను ప్రేరేపించి యిప్పించాడు. పెంతెకొస్తు దినాన రమారమి 3,000 మంది క్రైస్తవులయ్యారు (2:41). తరువాత అనుదినం చేర్చబడుతున్న వారిని గూర్చి తెలుపబడింది (2:47), త్వరలోనే 5,000 మంది పురుషులు సంఘంలో ఉన్నారు (4:4). దాని తదనంతరం, శిష్యుల సంఖ్య విస్తరించి పురుషులును స్త్రీలును సంఘంలో చేర్చబడ్డారు (5:14), శిష్యుల సంఖ్య యింకా విస్తరించింది (6:1, 7; 9:31; 16:5). ఆయా స్థలాల్లో క్రైస్తవులైనవారు "బహు" మంది అయ్యారు (9:42), "గొప్ప సంఖ్యలో" (11:21), "చెప్పుకో దగినంత మంది" (11:24), "గొప్ప జన సమూహము" (14:1), "అనేకులు" (14:21),"కొందరు ... గొప్ప జనసమూహము ... పెద్ద సంఖ్య" (17:4), "అనేకులు" (17:12), మరియు "అనేకులు" (18:8). దానికి ప్రతిఫలము దేవుని వాక్యము ప్రభలమై "విస్తరించడంలో కొనసాగింది" (12:24), "ఆ ప్రాంతమంతయు వ్యాపించింది" (13:49), "ఇంత ప్రభావముతో ప్రభువు వాక్యము ప్రభలమై వ్యాపించెను" (19:20).

“మనతో ఉన్న దేవుడైన” క్రీస్తునందు నశించినవారి పట్ల దేవుని అక్కర విదితమే. సంఘము యొక్క ఎదుగుదల విషయంలో ప్రభువైన యేసు యొక్క ఆసక్తి ఈ విధంగా ఉదహరించబడింది:

*క్రీస్తు ఆనందించనివి ...*

- పట్టకుండ చేపలను పట్ట జూడడం
- ఖాళీ భోజనపు బల్లలు
- కోత లేకుండ విత్తడం
- కాపు లేని అంజూరపు చెట్టు
- మందలో చేర్చబడని తప్పిపోయిన గొర్రె
- వెదకినా కనబడని పోగొట్టుకొన్న నాణ్యం
- పంటలు కోయబడని చేలు
- ఫలింపలేని ప్రకటన
- తండ్రియింటికి వెలుపలనున్న కూమారులు కుమార్తెలు.[4]

కేవలం సంఖ్యలో అభివృద్ధినే దేవుడు కోరడంలేదనుకో; సంఘం ఆత్మ సంబంధంగా కూడా ఎదగాలని ఆయన కొరుతున్నాడు (ఎఫెసీ. 4:11–16). సంఖ్యకొరకు సత్యాన్ని త్యాగం చేయాలని కూడా ఆయన కోరడం లేదు (యోహాను 17:17). అయినప్పటికీ, నశించిన వారిపట్ల దేవుని ప్రేమను కనుపరచవలసినవారమై యుంటాం. నశించినవారిలో ఎందరిని రక్షణలోనికి నడపడానికి సాధ్యపడుతుందో అందరిని నడిపిస్తాం.

## రెండవ మెట్టు: ప్రార్థించు.

సంఘం ఎదగాలంటే, సంఘం ప్రార్థించి తీరాలి. ఎందుకు? మొదటిగా, సంఘం యొక్క అభివృద్ధి కేవలం మన మీదనే ఆధారపడియుండదు. విన్నదాన్ని శ్రోతలు అంగీకరించే దానిమీద కూడా అది ఆధారపడియుంటుంది. మత్తయి 13:1–23లోని ఉపమానం ఒకే విత్తువాడు ఒకే విధమైన విత్తనములను ఒకే విధమైన పద్ధతులను వినియోగించి విత్తినా, శ్రోతల యొక్క అంగీకారాన్ని బట్టి వివిధములైన ఫలితాలు వచ్చినట్టు మత్తయి 13:1–23లోని ఉపమానం తెలుపుతోంది. అది దేవుని మీద కూడా ఆధారపడియుంటుంది, ఎందుకంటే వృద్ధికలిగించేది ఆయనే గనుక (1 కొరింథీ. 3:6). అంగీకరించే హృదయాలకొరకును, పంటను దేవుడు ప్రసాదించే దాని కొరకును మనం ప్రార్థించవలసి యుంటుంది. రెండవది, ప్రార్థన బలముగలదై యుంటుంది. మనం దేన్ని కోరుకుంటామో దాన్ని మనము వెదకి, తట్టి, అడిగినట్టయితే దాన్ని పొందుతామని బైబిలు బోధిస్తుంది (మత్తయి 7:7, 8). మరియు దేవుని చిత్తానుసారంగా మనము ఏదడిగినను, ఆయన మన మనవి ఆలకిస్తాడని మనకు తెలుసు, గనుక ఏమి అడుగుతామో, దాన్ని పొందుతాం (1 యోహాను 5:14, 15). మూడవది, “తన కోతకు పనివారిని పంపుమని కోత యజమానుని వేడుకొనుడని” ప్రభువైన యేసు మనకు కూడా తెలియపరచారు (మత్తయి 9:38). సంఘం ఎదగాలని నిజంగా సంఘ నాయకులు కోరినట్లయితే, దాన్ని ప్రారంభించవలసిన మరి శ్రేష్ఠమైన మార్గము పార్థన చేసేలా సంఘాన్ని ప్రోత్సహించడమే.

## మూడవ మెట్టు: సంఘ అభివృద్ధికి సహాయపడాలని తీర్మానించుకో

సంఘం ఎదగాలంటే, దాని ఎదుగుదలకు సహాయపడాలని వ్యక్తులు తీర్మానించు కొనియుండాలి. ఏ స్థలములోనైనా సంఘం ఎదగడానికి ఆరంభించిందంటే, ఒక వ్యక్తి (సాధారణంగా ఒక మిషనెరీ, సువార్తికుడు, లేక సంఘ నాయకుల్లో ఎవరో ఒకరు) యొక్క తీర్మానాన్ని బట్టి జరిగిన సంఘ ఎదుగుదల అనే అంశంపై పరిశోధనలు సూచించాయి. దేవుని సహాయముతో, సంఘం అభివృద్ధికావాలని తీర్మానించుకున్న వ్యక్తులు స్థానిక సంఘం యొక్క ఎదుగుదలకు మూలమై (తాళమై) యుంటారు.

సంఘపు ఎదుగుదలకు సహాయపడక ముందు ఆ పని తనకు అప్పగించేవరకు ఆ సభ్యుడు వేచియుండనవసరం లేదు. అతడు వెంటనే దాన్ని ప్రారంభించవచ్చు. దానికి కావలసినదంతా, క్రీస్తు ప్రభువుయొక్క సహాయంతో తాను చేయగలిగిన దాన్ని చేయడానికి తీర్మానించుకొని, నమ్మకంగా ఉండడానికిని, ఆత్మ సంబంధంగా ఎదగడానికిని; బలహీనులను ప్రోత్సహించడానికిని, త్రోవతప్పిన వారిని తిరిగి రప్పించడానికిని; నశించినవారిని సంపాదించడానికిని పూనుకొనడమే. ఈ సత్కార్యాలను చేయకుండ క్రైస్తవులను ఎవరూ ఆటంకపరచరు. క్రైస్తవులు ఈ కార్యాలను జరిగించుతున్నట్టయితే, యితరులు ఏమి చేస్తారు, ఏమి చేయకపోతారు అనే దానితో నిమిత్తం లేకుండగనే, సంఘం అభివృద్ధి చెందవచ్చు.

## నాల్గవ మెట్టు: సంఘ అభివృద్ధికి లక్ష్యాలను నిలుపుకో

నాల్గవ మెట్టునుండి ఏడవ మెట్టువరకు కొనసాగే విధానంలో లక్ష్యాలను నిలబెట్టుకొనడం[5] ఒక భాగమైయుంది. దీన్ని యిక్కడ ఎందుకు చర్చిస్తున్నామంటే, సంఘ అభివృద్ధికొరకైన ప్లానులో దీర్ఘకాలపు లక్ష్యాలను సంఘం ఆలోచించడానికి ప్రారంభించాలి లక్ష్యాలను నిలుపుకొనే స్థానిక సంఘంయొక్క కూడికలలో పాలుపొందడానికి సభ్యులందరికి అవకాశంయివ్వాలి. సభ్యులు సలహాయిచ్చే వాటిని స్థిరమైన, దీర్ఘకాలికమైన, తక్కువ కాలానికి చెందిన లక్ష్యాలుగా సంఘ నాయకులు తీర్చి దిద్దవచ్చు. ఈ లక్ష్యాలనుండియే సంఘం యొక్క ఎదుగుదలకు అనుకూలమైన నేర్పు బయటపడుతుంది. ఆ లక్ష్యాలమీదనే సంఘపు పనికి సంబంధించిన ప్రోగ్రాములన్నీ ఆ పనియొక్క భాగంగా ఎంచబడుతూ ఉంటాయి. సంఘం యొక్క లక్ష్యాలను సాధించడంలో అవి సహాయపడినట్టయితే, వాటిని ఉంచి, వాటిని యింకా వృద్ధిచేయాలి. అవి అలా చేయనట్టయితే, వాటిని వదలి పెట్టాలి.

## అయిదవ మెట్టు: గత ఎదుగుదలను, ప్రస్తుతపు అంతస్థును పరిశీలించాలి

సంఘ అభివృద్ధికి నిర్దిష్టమైన ప్లానును సిద్ధపరచడానికి సంఘ నాయకులు ఆరంభింపక ముందు, గతంలో సంఘం ఏమి జరిగించింది, ప్రస్తుతం ఏమి చేస్తుందో వారు నిర్ణయాలు చేయ వలసిన అవసరముంది. వారు ఎక్కడున్నారో, ప్రస్తుతం వారికి ఎలాటి మూలాధారాలు

ఏన్నాయో ఎరుగనట్లయితే, వారు ఎక్కడికి వెళ్లాలనుకున్నారో అక్కడికి చేరలేకపోవచ్చు.

## గత ఎదుగుదలను పరిశీలించు

గత ఎదుగుదలను పరిశీలించడానికిగాను, గత సంవత్సరాలనుండి ప్రస్తుతం వరకు గల అభివృద్ధిని సూచించుతూ ఎవరో ఒకరు ఎదుగదల యొక్క చార్టువేయవచ్చు: ఉదాహరణకు, గత 15 సంవత్సరాలుగా వస్తున్న ఆదివారపు హాజరును సంవత్సర వారిగా గుర్తించవచ్చు. ఆ గ్రాఫ్ యొక్క లైను పైకి వెళ్లుతుందో క్రిందికి దిగుతుందో నాయకులు గుర్తించవచ్చు; లేదా ఎక్కువ "ఎక్కుడు" "దిగుడులున్నాయేమో" చూడవచ్చు. తరువాత, ఆ కాలంలో ఎంత మంది జనులు సంఘంలోనికి వచ్చారో, వారు ఎలావచ్చారో ఆలోచింపవచ్చు. బాప్తిస్మం పొంది వచ్చారో (సంఘ సంబంధమైన కుటుంబాల్లోనుండి లేక "లోకంలోనుండి"), పునరుత్థరించబడడం ద్వారా వచ్చారా? లేక సభ్యత్వాన్ని పెట్టుకొనడంద్వారా వచ్చారా? పరిశీలించవచ్చు. మరియు సంఘంలోనుండి ఎంతమంది వెళ్లిపోయారు? ఎలా? (మరణంవల్లనా, పడిపోవడం వల్లనా, వేరొక స్థలానికి వెళ్లడం వల్లనా?) చివరిగా, "ఎందుకు?" అని వారు అడుగ వచ్చు. గ్రాఫ్‌లో "ఎగుడు" "దిగుడులు" ఎలా వచ్చాయని వారడుగవచ్చు. క్రొత్త సభ్యులను ఎందుకు కోల్పోతుంది? దానికి కారణాలు వ్యక్తులైయుండవచ్చు. సంఘనాయకులు, సువార్తికులు, సభ్యులు; కార్యక్రమాలు, లేక సమాజంలోని జనాభా (అది మారియుంటే దాని స్వభావం) అయ్యుండవచ్చు.

గత ఎదుగుదలను పరిశీలించినందువలన వచ్చే లాభమేమీ? సంఘానికి అది కొంత ప్రోత్సాహాన్ని యివ్వవచ్చు. బాప్తిస్మం యివ్వడంలోను, రక్షింపబడిన స్థితిలో జనులను నిలపడంలోను తాము తలంచిన దానికంటే సంఘం ఎక్కువగానే చేస్తున్నట్టు నాయకులు కనుగొనవచ్చు; ఎదుగుదల లేమి అనేది కొందరు మరణించడంలోను, కొందరు వేరే స్థలాలకు తరలిపోవడంలోను వారు జాడకట్టవచ్చు – ఆ రెండింటిలో ఏదియు సంఘముపై నేరంగా ఎంచబడదు. దీన్ని బట్టి ఏ ప్రోగ్రాములు తిరిగి ఉపయోగింపదగినవి, ఏవి వదలుకోవలసి యుంటుంది అనే సంగతి కూడా సూచింపబడుతుందో ఇతర వాటిలోవలే, సంఘంలో కూడా, గత అనుభవంలోనుండి మనం నేర్చుకోనట్టయితే, అదే తప్పులు తిరిగి జరిగింపవలసివస్తుంది.

## ప్రస్తుతపు స్థితిని పరిశీలించు

సంఘం యొక్క ప్రస్తుతపు పరిస్థితిని గూర్చి రెండు విషయాలు ఆలోచింప వలసి యుంటుంది: మనయందు గుప్తమైయున్న సామర్థ్యాన్ని, వాస్తవంగా ఉన్న పరిస్థితిని అంచనావేయాలి.

*సంఘం యొక్క నిజస్థితిని పరిశీలించడంలో, "మనం ఎలా చేస్తున్నాం?"* సంఘనాయకులు అడుగవలసియుంది. ఈ క్రింది ప్రశ్నలు మూడు పరిధులలోని ఎదుగుదలను అంచనావేసేలా సహాయపడతాయి:

*సంఖ్యయొక్క ఎదుగుదలను పరిశీలించు:* (1) ప్రస్తుతపు సభ్యత్వమెంత, మరియు హాజరు ఎంత? (2) క్రొత్తగా మారిన వారెందరు? (3) గత సంవత్సరంలో సభ్యత్వమెంత, హాజరెంత, మారినవారెందరు? (4) గత సంవత్సరం సంఘంలోనుండి ఎందరు వెళ్లి పోయారు, ఎలా?

*ఆత్మసంబంధమైన ఎదుగుదలను పరిశీలించు:* (1) హాజరు, చందా. పనిలో పాలు పుచ్చుకొనడం, క్రీస్తువంటి స్వభావం కలిగియుండడం స్థానిక సంఘంలో ఏ స్థాయిలో ఉండేది? (2) వ్యక్తిగతంగా ప్రతి సభ్యునితో ఎలాగుండేది?

*అవయవాలుగా ఎదిగిన దాన్ని పరిశీలించు:* దేవుడు తనకు ప్రసాదించిన తలాంతును ఉపయోగించడానికిగాను ప్రతి క్రైస్తవునికి అతనికి లేక ఆమెకు సంఘం అవకాశాలను కల్పించిందా? (1) సంఘ కార్యక్రమాలలో క్రొత్తగా వచ్చిన సభ్యులు పాలుగలవారైయున్నారా? (2) ఇటీవల సంవత్సరాలలో క్రొత్త నాయకులు, ఉపదేశకులు, సహకారులు, పాటలు నడిపించేవారు ఎంతవరకు తర్ఫీదు పొంది పనిలో పెట్టబడుతున్నారు? (3) తలాంతుల అభివృద్ధికి సంఘం అవకాశాలు కల్పించిందా? (4) ప్రస్తుతమున్న సభ్యులకు ఉన్న తలాంతులేమి? (5) ఉపయోగింపబడని తలాంతులు మీకు ఏమైనా ఉన్నాయా? (6) ప్రభువు సేవలో అతనికి లేక ఆమెకు అనుగ్రహింపబడిన తలాంతులు ఉపయోగింపబడేలా అవకాశాలు కల్పించబడుతున్నాయా?

*దాగియున్న సంఘపు సామర్థ్యాన్ని పరిశీలించడంలో, "మనకున్న అవకాశాలేవి?"* అని *అడుగు.* సంఘంలో గుప్తమైయున్న సామర్థ్యాన్ని నిర్ణయించడంలో, సంఘ నాయకులు ఈ ప్రశ్నలను అడుగవలసినవారై యుంటారు:

*సిబ్బందిని గూర్చి అడుగు:* నేటి సభ్యత్వం ఎలాటిది? స్థానిక సంఘ సభ్యత్వంలోని వారి వయస్సు ఎంత? వారు ఆడా? లేక మగా? వారి సామాజిక స్థితి, విద్యాబుద్ధుల సంగతి, అల్పసంఖ్యాక వర్గమా, సభ్యుల యొక్క వృత్తులు అనే వాటిపరిస్థితి ఏమి? సంఘంలో ఎలాటి కుటుంబపు జంటలున్నాయి, సంఘంలోని కుటుంబాలు ఎలాటి బాంధవ్యాలను కలిగియుంది? వారి అభిలాషలు, సామర్థ్యాలు, ప్రతిసభ్యుని యొక్క తలాంతులు ఎలాటివి? ఎలాటి పాత్రవహించేవారు (ఉదా: ఉపదేశకులు, పరిచారకులు, పెద్దలు) ప్రస్తుతం ప్రతిసభ్యుడు హాజరౌతున్నాడా గతంలో ప్రతి ఒక్కరు ఏమేమీ చేశారు?

*ఎదురు చూడదగిన దాన్ని గూర్చి అడుగు:* సభ్యులు కాని వారిలో క్రమంగా హాజరయ్యేవారెవ్వరు? సభ్యులు కాని వారి కుటుంబాల్లో నుండి తరచుగా బైబిలు క్లాసులకు వచ్చే పిల్లలు ఎవరు?

*ప్రోగ్రాములను గూర్చి అడుగు:* వాక్యం ప్రకటించడానికిని, ఆత్మలను రక్షణలోనికి నడిపించడానికిని ప్రస్తుతం ఏమి చేయబడుతుంది, ఆ ప్రోగ్రాములు ఎంతవరకు ఫలభరితంగా ఉన్నాయి?

*జనాభాను గూర్చి అడుగు:* సంఘం ఉండే స్థలంలో సమాజం యొక్క గుణగణాలు ఎలాటివి? ఏ గుంపులు అంగీకరించే వారైయుంటారు? సమాజం ఎలాటి అవకాశాలను కల్పిస్తుంది?

సంఘం యొక్క ప్రస్తుతపు పరిస్థితి, దానియందు గుప్తమైయున్న సామర్థ్యాన్ని తీర్మానించడంచేత, ఏ ప్లానులు చేయాలో ఎరిగే స్థితిలో సంఘ నాయకులున్నారు, అంటే, ఎలాటి ప్రోగ్రాములైతే పని చేస్తాయి, ప్రభువు ఏ అవకాశాలద్వారాలను తెరిచారు అనే విషయాలను నిర్ణయించగల స్థితిలో వారు నిలిచియుంటారు.

## ఆరవ మెట్టు: సంఘ అభివృద్ధికి ప్లాను తయారుచేయ్

లక్ష్యాలను గూర్చి ఆలోచించడంలోను, గతపు, ప్రస్తుతపు పరిస్థితులను పరిశీలించడం లోను కాలం గడిపిన తరువాత సంఘ నాయకులు, స్థానిక సంఘం యొక్క సహాయంతో భవిషత్‌లో అభివృద్ధి అయ్యేప్లానును తయారు చేయాలి.[6]

## సాధారణమైన కార్యానిర్వాహణ నేర్పులు

స్థానిక సంఘాలన్నింటికి సాధారణంగా ఉండే కార్య నిర్వహణ నేర్పులు ఎదుగుదల కొరకైన ప్లానులో చేర్చబడ్డాయి. ఈ క్రింది వాటిలో ఉన్నాయి:

1. *ఆకర్షణీయమైన తత్వాన్ని పెంచుకో*, అంటే ఎదుగుదలకు అనుకూలమైన "ఔను" అనే భావాన్ని అభివృద్ధిచేసికో. స్థానిక సంఘంపై సద్భావం కలిగియుండేవరకు సభ్యులు "మంచి సమాచారాన్ని" వ్యాపింపజేయరు.

2. *స్నేహ భావంగల సంఘంగా రూపొందు*, ప్రేమగాను, వెలుపటి వారికి తెరువబడిన విధంగాను ఉండు. వచ్చేవారికి "స్నేహభావంగా" ఉండాలంటే, సంఘాన్ని – దాని సభ్యులను, వసతులను, కార్యక్రమాలను, ఆరాధనను – సందర్శించేవారి దృష్టిలో చూస్తు – (లేఖనపు హద్దుల్లో నిలిచి) విజిటర్స్‌ను ఆహ్వానించడానికి అవసరమైన మార్పులు చేసికొంటూ ఉండాలి.

3. *సువార్త వ్యాపకాన్ని నొక్కి చెప్పు* – సువార్తచేయడంలో ప్రత్యేకించి ప్రతిఒక్కరి సహాయం అవసరం. నశించినవారిని మార్చడంలో సంఘం ఎదగాలంటే, సువార్త ప్రకటించడం యొక్క ప్రాముఖ్యతను నాయకులు నొక్కి చెప్పుతూ ఉండాలి. మత్తయి. 28:19, 20 లోనిది "గొప్ప ఉత్తరువు" గాని గొప్ప సలహాకాదు అని సభ్యులు గ్రహించవలసియుంది. ఆత్మలను రక్షించడంలో మనం విశ్వసించాలి, ఉపదేశించాలి, అలా ప్రవర్తించాలి – యింటనేమి యితర దేశాల్లో కూడా. అది సంఘం కోరుకునే పనుల్లో ఒకటై యుండక, క్రీస్తు శరీరము యొక్క వృత్తియనేది వాస్తవమై యుంది!

4. *పాలుపొందడాన్ని ప్రోత్సహించు.*[7] అతని లేక ఆమె తలాంతును వినియోగించుతూ, యిందు పాలు పొందడంలో సభ్యులు వ్యక్తిగతంగా బాధ్యతను అంగీకరించితే సంఘం ఎదుగుతుంది.

5. *పలు విధములైన పద్ధతులను వినియోగించు.* ఒకే పద్ధతిని ఉపయోగించడంకంటే, పలువిధములైన పద్ధతులను ఉపయోగించడం ద్వారా స్థానిక సంఘాలు ఎక్కువ మంది జనులను సంపాదించినట్టు కొన్ని పరిశోధనలు సూచిస్తున్నట్టున్నాయి.

6. *అంగీకరించే గుంపును గురిగాపెట్టుకో.* ఏ సమాజంలోనైనా, యితరులకంటే కొందరు జనులు ఎక్కువగా అంగీకరించే వారుగా కన్పిస్తారు. వారిని సంధించ ప్రయత్నించడం మంచి పాలసీ (అందరికి వర్తింపచేసే సాధారణమైన పిలుపును విడిచిపెట్ట నవసరం లేకుండనే)

7. *నిలిచిపోయే వారి సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నించు.*[8] కొందరు సభ్యులైనా పడిపోకుండ ఏ స్థానిక సంఘమూ పూర్ణంగా ఈ సమస్యను పరిష్కరించలేదు కాని, దానిలో ఎక్కువమంది సభ్యులను నమ్మకం నిలుపుకోకుండ ఏ సంఘమూ సంఖ్యలో వృద్ధి పొందనేరదు.

8. *ఆరాధనా కార్యక్రమాలు మెరుగుగలవిగాచేయి.* సభ్యులకును, సభ్యులుకాని వారికిని

మెరుగుగలవిగా చేయబడే ఆరాధనా కార్యక్రమాలు సంఘాన్ని ఎదిగేలా చేస్తాయి. అతి ప్రాముఖ్యమైనది, మన ఆరాధనయందు దేవుడు ఆనందించాలి. సాధారణంగా ఆరాధనలో ఉండేవారి అనుభవాన్ని బట్టి సంఘంపై సభ్యులు కానివారికి మొదటి సద్భావన కలుగుతుంది. తొలి అభిప్రాయాలు ప్రాముఖ్యమైనవి. సందర్శించే వారికి మన కార్య క్రమాలు సహాయకరంగా ఉన్నట్టయితే, మన ఉపదేశాన్ని వినడానికి వారు ఎక్కువగా యిష్టపడతారు.

9. *బహిరంగ ప్రకటనలు చేయి.* బహిరంగ ప్రకటనలు చేసినంత మాత్రాన సంఘం అభివృద్ధికాదు, కాని వృద్ధిచెందడానికి అది అనుకూల పరిస్థితులను కల్పించే అవకాశం ఉంది.

## కార్యనిర్వాహణలో నిర్దిష్టమైన నేర్పు

స్థానిక సంఘం యొక్క అభివృద్ధికి అనుకూలమైనట్టు ప్రత్యేకమైన ప్లానును వేయవలసియుంటుంది. ప్రతి స్థానిక సంఘానికి ప్రత్యేకమైన ప్లానే ఎందుకు అవసరమై యుంటుంది? ఎందుకంటే "నిర్దిష్టమైన రూలు" ను బట్టి: ఒక నిర్దిష్టమైన స్థానిక సంఘంయొక్క మిళితమైన పరిస్థితులు దానికే ప్రత్యేకించినవై యుండవచ్చు, అట్టివే – యితర స్థానికసంఘాల్లో నకిలీ చేయబడకపోవచ్చు.

ఈలాటిది సాధారణంగా గ్రహింపబడదు. మన సహోదరత్వంలో గొప్ప సంఘ అభివృద్ధికి ప్రతి స్థానిక సంఘం ఉదాహరణగా చెప్పబడింది – తక్కిన స్థానిక సంఘాలుకూడా "వెళ్లి అలాగే జరిగించు" మన్నట్టు – అది ఒక రకమైన సమాజంలో ఒక విధమైన సభ్యత్వంతో కూడిందైయుంటుంది. ఈలాటి ఊహతో ఉన్న సమస్య ఏమంటే, స్థానిక సంఘాలన్నీ ఒకే రకమైన పరిస్థితులుంటాయని – అయితే అవి వ్యత్యాసమైన పరిస్థితులు కలిగియుంటాయి – (సమాజాన్నిబట్టి, జన సాంద్రతను బట్టి, వగైరాలనుబట్టి వేరైయుంటాయి). ఒక కార్యక్రమం ఒక స్థలంలో సంఘ అభివృద్ధిని జరిగించిందంటే, ఉదాహరణకు, డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్లు నివసించే పట్టణపు చరియల్లో క్రొత్తగా ప్రారంభమైన స్థానిక సంఘం ఆ ప్రోగ్రాముల వలన వృద్ధిచెందిందంటే, ఎక్కువ మార్పులు చేయకుండగనే అవే ప్రోగ్రాములు మరొక రాష్ట్రంలోని చిన్ని టౌన్సులో వినియోగించుకోవచ్చు. (అయితే ప్రతి స్థలంలో అదే సరిపోతాయని చెప్పవల్లపడదు.

అయితే సంఘ నాయకులు నిర్దిష్టమైన కార్యనిర్వాహణకు ఎలా చేరుకుంటారు? దానికి యిక్కడ అయిదు సలహాలున్నాయి:

మొదటిది, ప్లానింగ్ అంటే, తప్పకుండా ''ఆర్గనైజ్డ్'' ప్రోగ్రామ్సు మాత్రమే ఉండనవసరంలేదు. ఎంత తక్కువ "ఆర్గనైజ్డ్" గా మన పని ఉంటే, అంతమంచిది. మరో విధంగా సంఘం యొక్క లక్ష్యాలను సాధించలేనప్పుడు మాత్రమే "ఆర్గనైజ్డ్ ప్రోగ్రాములను" ఉపయోగించుకోవాలి.

రెండవది, సంఘం యొక్క బలాలను నొక్కి చెప్పాలి. ప్రతి స్థానిక సంఘమూ ఒకటి లేక అంతకంటే ఎక్కువైన పరిథులలో బలంగా ఉంటాయి. దీనిమీద సంఘం యొక్క ప్రోగ్రాములు కట్టబడాలి.

మూడవది, సువార్తను ప్రకటించడంలోను, అవసరతలో ఉన్న వారికి సహాయం చేయడం

లోను, సంఘాన్ని బలపరచడంలోను, దేవుని ఆరాధించడంలోను శ్రేష్ఠమైన పద్ధతులను ఉపయోగించు. ఒక స్థానిక సంఘానికి శ్రేష్ఠంగా ఉన్న పద్ధతులు మరొక సంఘానికి శ్రేష్ఠమైనవిగా ఉండనవసరం లేదు. ప్రతి భ్రమను ఉపయోగించకుండేలా జాగ్రత్తపడు.

నాల్గవది, విస్తారంగా గ్రహింపదగిన ప్లాన్. "ఆర్గనైజ్డ్ ప్రోగ్రామ్సు" అవసరమైనట్లయితే, అప్పుడు అవి సరిగా చేయబడాలి! ఒక ప్రోగ్రాం కొరకైన విజయవంతమైన ఈ క్రింది సమాచారం యిమిడియుంది: (1) ఎవరు ఏమి చేస్తారు, (2) టైమ్‌టేబుల్, (3) డబ్బు పెట్టడం, (4) బహిరంగ ప్రకటనచేయడం, (5) ప్రోగ్రాం ఎలా ముగించాలి, (6) ఆ పనిని ఎలా వెంబడించాలి.

అయిదవది, ఎడతెగక ప్లాన్ చేస్తూ ఉండు. నిశ్చలంగా, చేసినదానికి విలువకట్టాలి, భవిష్యత్తు కొరకు క్రొత్త ప్లాను వేస్తూండాలి. విజయవంతంగా ఉన్నా లేకున్నా, ప్రతి ప్రోగ్రాం ఒక నేర్చుకునే అనుభవంగా ఉండి, తరువాత ప్రోగ్రాం సిద్ధపరచడంలో సహాయపడుతుంది. ప్రతిసంవత్సరం యొక్క కార్యక్రమాలు తరువాత సంవత్సరం యొక్క ప్లానుకు పరిసర పరిస్థితిగా ఉంటుంది.

## ఏడవ మెట్టు: ప్లాన్సును పనిచేయించు

ప్లాన్సు కేవలం నాయకుల మనస్సులో ఉన్నంతకాలమో లేక అవి కాగితాలమీద ఉన్నంతకాలమో అవి పని చేయనేరవు. పని ప్లాన్ చేయబడాలి వాస్తవమే, కానీ ఆ ప్లాన్సు పనిలో పెట్టాలి. అంటే ఏమి చేయాలి?

మొదటిగా, అది ప్రారంభించడానికి చాలకాలం ముందు, పని సహకారంతో ప్లాన్ చేయబడాలి. ప్లానింగ్‌లో దానికి సంబంధించిన ప్రతి ఒక్కరిని దించాలి. రెండవది, ఒక వేళ ఆర్గనైజ్ ప్రోగ్రాం మొదలు పెట్టాలనుకుంటే, ఎవరికో ఒకరికి దానిని అప్పగించి, ఆ ప్రోగ్రాం విజయవంతంగా అమలు పరచేలా అధికారము, డబ్బు తనకు అందేలా చూడాలి. మూడవది, ప్రోగ్రామును గూర్చి స్థానిక సంఘానికి సమాచారమందిస్తూ ఉండు; మంచిగా సమాచారం అందించడమే విజయవంతమైన సంఘపు పనికి తాళపుచెవి. నాల్గవది, ఉద్దేశం కలిగించ డానికిని, నమ్మింపజేయడానికిని, పనిలో పాలుగలవారుగా సభ్యులను ప్రేరేపించడానికిని కొంత శ్రమతీసికో. అయిదవది, వృద్ధిచేయడం అవసరం. సభ్యులమధ్య ప్రోగ్రామ్సును వృద్ధిచేయి, సంఘమునకు వెలుపలి వారికి ఎరుకచేయి, బహిరంగ ప్రకటనచేయి. ఆరవది, ఆరంభం నుండి కడవరకు పనిని పర్యావేక్షించు. మంచి ప్రారంభం అత్యవసరమే, కాని అది సరిపోదు. ఏ ప్రోగ్రామునకైనా కొనసాగింపబడుతున్న దృష్టి అవసరం. దాన్ని వెంటాడడం, కొనసాగించు తున్న అభివృద్ధి ప్రాముఖ్యం. ప్రోగ్రాం యొక్క అంతాన్ని ప్లాన్ చేయడం కూడా ప్రాముఖ్యమే. ఫలితాలను కొనియాడు; సాధించిన మేలునుబట్టి దేవుని స్తుతించు. ఏడవది, ఏ ప్రోగ్రాం ముగించిన తరువాతనైనా, దాని విలువ లెక్కకట్టబడాలి: "దాన్ని యింకా శ్రేష్ఠంగా ఎలా చేసియుండవచ్చు? దాన్ని మరలా జరిగించితే, ఎలా వృద్ధిచేయగలం?" అని యోచించాలి. ఆ ప్రోగ్రాంనుండి పొందిన అనుభవం నుండి, తరువాత ప్రయాసకు క్రొత్త ప్లాను చేసికోవచ్చు.

## ముగింపు

సంఘానికిగాని, సంఘ నాయకత్వానికిగాని కేవలం సంఖ్యయే కొలపరిమాణంకాదు. సంఖ్యయే ఎల్లవేళలా నాయకత్వపు విజయానికి కొలప్రమాణమైతే, నోవహును, యిర్మీయాయు భయంకరంగా ఓటమిని రుచిచూచిన వారుగా భావింపబడవలసివస్తుంది. ప్రభువైన యేసుయొక్క భూనివాసపు అంతములో, ఆయన సిలువ వేయబడ్డారు, తన శిష్యులందరు ఆయనను విడిచిపోయారు–వారిలో ఒకడు ఆయన్ను అప్పగించాడు, మరొకడు ఆయన్ను ఎరుగనన్నాడు – ఆయన పరిచర్య విఫలమైనట్టు చూడడం తేలికే,

ఒక్క ఆత్మ రక్షింపబడడంలో పాలి భాగస్థుడవై, సంఘం అభివృద్ధి చెందేలా చూడడం ఎంత ఆనందదాయకం! నీ విశ్వాస్యతనుబట్టి, శ్రద్ధతో జరిగించిన నీ ప్రయాసను బట్టి సంఘం వృద్ధి చెందింది దానికి ప్రతిఫలంగా మరో విధంగా అక్కడ ఉండలేని పరలోకంలో ఉంటారనే దానిలో ఉండే పులకరింపు ఎలా ఉంటుందో ఊహించు! మనం జ్ఞానయుక్తంగా ప్లాన్‌చేసి, మంచిగా పని చేసినట్లయితే, పులకరింపు కలిగించే ఆలోచన మనదే ఔతుంది–"గురి చూడనట్టుగా కాదు" (1 కొరింథీ. 9:26) గాని, "నేర్పరియైన శిల్పకారునివలె," తాను కట్టేది ఎలాటిదో "జాగ్రత్తగా" చూచుకొంటుంది (1 కొరింథీ. 3:10), "ఏ విధముచేతనైనా కొందరిని రక్షింపవలెనని" అన్ని విషయములలో అందరివంటివాడవై యుండాలి (1 కొరింథీ. 9:22).

---

సూచనలు

[1]Darrel G. Rickard, "The Lord's Church Is Marching," in the bulletin of the Tenth and Rockford Church of Christ, Tulsa, Oklahoma (7 June 1964). [2]Flavil R. Yeakley, Jr., "Churches of Christ Growing Again," *The World Evangelist* 19 (August 1990): 1. [3]ఈ మెట్లు ప్రాథమికంగా సంఖ్యలో ఎదగడానికి సంబంధించినవి, ఇది ప్లానును ఆత్మసంబంధమైన ఎదుగుదలకు సహాయపడేలా తీర్చిదిద్దుతుంది. మిగిలిన పాఠమంతా సంఖ్యలో ఎదుగుదలను నొక్కి చేప్పేదైనా, క్వాలిటీ ఎదుగుదలకంటే యిది ఎక్కువ ప్రాముఖ్యమైనదని చెప్ప బూనుకోలేదు. [4]C. Wayne Zunkel, *Growing the Small Church–A Guide for Church Leaders* (Elgin, Ill.: David C. Cook, 1982), 23. [5]ఈ పాఠంపై మరికొన్ని విషయాలకొరకు "గమ్యాన్ని ఏర్పరచుకొనడం" అనే పాఠాన్ని చూడు. [6]ఆరవ మెట్టు: "సంఘ అభివృద్ధికి ప్లాను తయారు చేయ్," మరియు ఏడవ మెట్టు: "ప్లాన్నును పని చేయించు" మీద ఎక్కువ వర్తమానంకొరకు, "మేనెజ్‌మెంట్" అనే పాఠాన్ని చూడు. [7]"పాలుపొందడాన్ని ప్రోత్సహించడం" అనే పాఠాన్ని చూడు! [8]"మానుకొనేవారి సమస్యను పరిష్కరించడం" పాఠాన్ని చూడు.